బడ్జెటులో డబ్బు కేటాయించి[illegible] పాతపట్టణం తాలూకా కార్యాలయ భవనాన్ని కట్టించేపని ఇంకా [illegible] లేదని వివరిస్తూ రెవెన్యూ మంత్రి మరొక విజ్ఞప్తిని శ్రీ లక్ష్మణ[illegible] సమర్పించారు.

ప్రస్తుతం ఈ కార్యాలయాలు [illegible] అవతల అద్దెభవనంలో ఉంటున్నందు[illegible] ప్రజలకు ఇబ్బందిగా ఉంటున్నదని వివరించారు. ఈ భవనాల నిర్మాణం పని వెంటనే ప్రారంభమయ్యేటట్టు చూడవలసినదిగా మంత్రిని అభ్యర్థించారు.

## పాతపట్టణం తాలూకాలో నీటివనర్లు

### మరమ్మతు అలస్యంగా జరుగుతోంది

హైదరాబాదు, జూన్ 5: [illegible] కుళంజిల్లా పాతపట్టణం తాలూకాలో నీటివనర్ల మరమ్మతుపని చాలా ఆలస్యంగా జరుగుతుందని రాష్ట్ర మంత్రి శాసనసభ్యుడు శ్రీ ఎల్. లక్ష్మణదాస్సు వివరించారు. వంశధారా నదికి కొన్నిచోట్ల పడిన గండ్లకు పర్మనెంటు పద్ధతిలో మరమ్మతు చేయకపోవడం అంటున్నదని వివరించి వెంటనే ఏర్పాటు చేయించవలసినదిగా మంత్రిని కోరారు.

బడ్జెటులో డబ్బు కేటాయించి[illegible] పాతపట్టణం తాలూకా కార్యాలయ భవనాన్ని కట్టించేపని ఇంకా [illegible] లేదని వివరిస్తూ రెవెన్యూ మంత్రి మరొక విజ్ఞప్తిని శ్రీ లక్ష్మణ[illegible] సమర్పించారు.

ఈపర్యటనలో శ్రీ కిషీ, హాంకాంగ్, బర్మా, పాకిస్తాన్, సీ[illegible], పిలిప్పీన్స్, థాయిలాండ్, భారతదేశాలు సందర్శించారు.

# ఆహారధాన్యాల సరఫరాకు ప్రాంతీయ మండలి ఏర్పాటు

## మద్రాసు ప్రభుత్వ సూచన యింకా ఆలోచనలో ఉన్నది

మద్రాసు, జూన్ 5: ఆహారధాన్యాల సరఫరా నిమిత్తం ఆంధ్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలు మూడింటిని ఒక మండలముగా ఏర్పాటు చేసి ధాన్యం సప్లయి బాధ్యతను పూర్తిగా మండలంలోని వారే చూచుకొనేట్లు ఏర్పాటుకు అంగీకరించాలని మద్రాసు ప్రభుత్వం భారతప్రభుత్వానికి గావించిన సూచననుగురించి కేంద్రప్రభుత్వం ఇంకాయిదమిద్దమనియేనిర్ణయమూ చెప్పలేదనిఆవిషయంయింకాఆలోచనలోనే ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కాదార్ యీవాళ చెప్పారు.

దక్షిణ ప్రదేశంలో గల కేరళ మద్రాసు, మైసూరు ఆంధ్రరాష్ట్రాలు కలసి యేక మండలంగా ఉండవచ్చని కేంద్రప్రభుత్వం మొదట అభిప్రాయాన్ని సూచించినదట. అయితే మద్రాసు రాష్ట్రం కేరళ మైసూరు రాష్ట్రాలు మూడూ యించుమించు ధాన్యఉత్పత్తి విషయంలో లోటు రాష్ట్రాలే అయి ఉండడంచేత యీ మూడురాష్ట్రాలను ఆహారంలో కొద్దిగా మిగులు జిల్లా అయిన ఆంధ్రప్రదేశ్‌తో పూర్తిగా ముడిపెట్టడం సమంజసం కాదని కేరళకు ఆహారసప్లయి బాధ్యతను కేంద్రం తీసుకొని తతిమ్మా మూడు రాష్ట్రాలను ఒక మండలంగా చేయవచ్చని మద్రాసు ప్రతినిధులు జాతీయ అభివృద్ధి ప్రణాళికల సమావేశంలో సూచించారట. ఈ విధంగా ఆంధ్ర, మద్రాసు మైసూరు రాష్ట్రాలు ఆహార సరఫరా నిమిత్తం ఏకమండలంగా ఏర్పడితే ప్రజలకు కావలసిన బియ్యం సప్లయికిగాను యీ ప్రాంతాలలో ఉత్పత్తికాగల సరుకుమీద మాత్రమే ఆధారపడవలసి ఉంటుంది. అప్పుడు కేంద్రంనుంచి బియ్యంయీపలో దేనీ సహాయం ఉండబోదనీ అవస

పోలీసు డిపార్టుమెంటు

## వేలం నోటీసు

ఒక సెకండ్ హెండ్ పోలీసు మోటారు లారీ A.D.V. 2501 (H.P. 23.4, మోడలు 19[illegible]) విశాఖపట్నం పోలీసు రిజర్వు మైదానములో తే 25.6.57 ని సాయంత్రము 4 గంటలకు, బహిరంగముగ వేలము వేయబడును. అమ్మకపు వివరములు రిజర్వుపోలీసు సార్జెంటు మేజరువారి ద్వారా తెలిసికొనవచ్చును.

(Sd) యం. వి. నారాయణరావు,
జిల్లా పోలీసు సూపరింటెండెంటు
విశాఖపట్నం.

---

ఏలూరు మ్యునిసిపాలిటీ

జి. ఓ. నెం. 2871 పి. హెచ్.

తే 14-10.44 ది ప్రకారం పూర్తి అర్హత పొందిన అభ్యర్థుల నుండి రు. 90-3-105-5-120 స్కేలుపై టౌన్ ప్లానింగు అండ్ బిల్డింగు ఓవర్సీరు ఉద్యోగములో 8 నెలలు సెలవు ఖాళీలో పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఏలూరు మ్యునిసిపల్ గ్రేజ్ లీలో 10-6-57 లోగా రు. 1 చెల్లించి నిర్ణీతఫారమును పొంది దరఖాస్తు చేయవలెను.

(సం) టి. కమలవిష్ణు,
కమీషనర్.
మున్సిపల్ ఆఫీసు, ఏలూరు, 28-5-57.

---

కమీషనర్, హిందూ దేవాదాయ, ధర్మాదాయ ఎడ్మినిస్ట్రేషను శాఖ, ఆంధ్ర, గుంటూరు వారి ప్రొసీడింగ్సు.

తేదీ: శ్రీ ఆర్. వెంకటరెడ్డి, బి. ఏ; బి. ఎల్; కమీషనర్.

కర్నూలుజిల్లా - ఆదోని తాలూకా ఆదోని పట్టణములోని శ్రీ రుక్మిణీ పాండురంగ విఠలస్వామి దేవాలయం విషయంలో భూమి అమ్మకం గురించి

చర్చ: దేవాలయమునకు సంబంధించిన కర్నూలుజిల్లా, ఆదోని తాలూకా, రమణపురం గ్రామములోని కట్టుబడి ఈశాం ఎస్. నెం. 888 క్రింద నున్న 8 ఎ. 15 గుంటల పల్లం సదరు దేవాలయ ట్రస్టీ సెక్షన్ 39 (1) క్రింద అమ్మకమునకు అనుమతికొరకు 27-12-55 న పెట్టిన దరఖాస్తు.

2. నోటీసు 1/57-1 జుడిషియల్ తే 28-2-1957.

ఆర్డరు నెం. 129 A తే 26-4-1957 ది. ఈ నోటీసు 5-4-57 తేదీన, 26-4-57 తేదీన చివరి వాయిదాతప్పచ్చి ఈరోజు వరకు ఆలోచన నిమిత్తమై నిలచియుంది. దీని విధమైన అడ్డంకులు, పలహాలు ఎవరి నుండి రాకపోవుటచే కమీషనరుగారు ఆయన దొడుట పెట్టిన అన్ని విషయము [illegible] పరిశీలించి తీర్పునకు విధముగా [illegible] ముందుగా [illegible] ఆదోని తాలూకా [illegible] గ్రామములో [illegible] కట్టుబడి ఈశాం నెం. 8-15 [illegible] అమ్మకమునకు పై దేవాలయపు [illegible] చేసి [illegible] వారు, భళ్ళారి జిల్లా, [illegible] అమ్మ [illegible] అమ్మకము [illegible] దేవాలయ, [illegible] 29 న సెక్షను [illegible] నిరోధించువట్టి [illegible] అందరకూ తెలియ పరచబడుచున్నది. నిర్ణయించిన కాలములో [illegible] అడ్డంకులు రాలేదు.

కాబట్టి నేను కదరు ఎ8-15భూమిని బహిరంగ వేలములో విశాలమైన ప్రకటన జరిపి అమ్ముటకు అనుమతించితిని కదరు అమ్మకమువలన వచ్చిన ధనమును ఒక బ్యాంకులో జాగ్రతపరచి ఆ డబ్బుతో దేవాలయ కాలేజీలనులలో విద్యాసగృహములు నిర్మించి, ఎస్టేట్లు జరిపి, అనుమతిపొంది నివాసమున కియ్యవలెను.

(సం) ఆర్. వెంకటరెడ్డి.
కమీషనర్.

---

## స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలు

(3 వ పుట తరువాయి)

43341 45 46 73 74 76 77 79 80 88 89 95 99 400 2 9 నుంచి 12 16 నుంచి 20 25 26 28 29 32 33 39 40 43 47 58 నుంచి 60 64 70 85 నుంచి 87 90 91 98 502 6 10 13 14 22 26 నుంచి 30 34 36 నుంచి 38 40 42 44 45 47 53 63 నుంచి 65 67 72 నుంచి 74 79 82 84 86 నుంచి 88 90 92 నుంచి 94 96 97 601 2 4 6 7 9 10 13 14 16 నుంచి 19 21 22 24 26 27 29 నుంచి 35 37 38.

### హైదరాబాదు

43640 41 43 నుంచి 46 49 53 నుంచి 55 57 59 61 64 65 67 68 71 నుంచి 73 76 78.

### ప్రైవేటు - రెగ్యులర్

#### శ్రీకాకుళం జిల్లా

లేవు

#### విశాఖపట్టణం జిల్లా

43695, 43709.

#### తూర్పుగోదావరి జిల్లా

43721 మాత్రం.

#### పశ్చిమగోదావరి జిల్లా

43776 78 91.

#### పశ్చిమ కృష్ణాజిల్లా

43817, 43827.

బందరు నోబుల్ ఉన్నతపాఠశాల ప్రయివేటు-రెగ్యులర్ అభ్యర్థుల పరీక్షా ఫలితాలు నిలుపుచేయడమైనది.

#### గుంటూరుజిల్లా

43905 మాత్రం.

#### నెల్లూరు జిల్లా

43941 మాత్రం.

#### కర్నూలుజిల్లా

43961 మాత్రం.

#### అనంతపురం జిల్లా

43981 మాత్రం.

#### కడపజిల్లా

లేవు.

#### చిత్తూరుజిల్లా

44009 37 41 44042.

### ప్రైవేటు - ఉపాధ్యాయులు

#### గుంటూరుజిల్లా

44059 మాత్రం.

ఈ క్రింది పాఠశాలల విద్యార్థుల పరీక్షా ఫలితాలు నిలుపుచేయడమైనది:

[illegible] బోర్డు ఉన్నత పాఠశాల, కొండ [illegible]

[illegible] ఉన్నతపాఠశాల, [illegible]

[illegible] బోర్డు ఉన్నత [illegible] చిరకల.

[illegible] ఉన్నతపాఠశాల, బాపట్ల.

[illegible] బోర్డు ఉన్నతపాఠశాల, గురజాల.

6. బోర్డు ఉన్నతపాఠశాల, కారంపూడి.

7. బోర్డు ఉన్నతపాఠశాల, చిత్తూరు.

8. బందరు నోబుల్ ఉన్నత పాఠశాలలో పరీక్షకు హాజరైన ప్రైవేటు అభ్యర్థులు.

---

## దేశీయవైద్య పరిశోధన: కేంద్రం విరాళం

న్యూఢిల్లీ, జూన్ 4: 1957-58 సం॥ లో దేశీయవైద్య పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం నాలుగున్నర లక్షల రూపాయలను విరాళంగా ఇస్తోంది. ఇందులో జాంనగర్ లోని పరిశోధన కేంద్రానికి 2 లక్షలు, శిక్షణాకేంద్రానికి ఒక లక్ష ఇస్తున్నారు.

---

## దక్షిణ రైల్వే

### టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, విజయవాడవారు ఈ దిగువ పనులకు సీలు పర్చంటేజి టెండర్లను/లమ్‌సమ్ పెర్చంటేజి టెండర్లను వారికి 27-6-57 మధ్యాహ్నం 12 గంటలలోపుగా చేరునట్లుగా కోరుచున్నారు.

| పని నెం. | పని వివరము. | చెల్లించవలసిన బయానా సొమ్ము |
|---|---|---|
| 1. | సత్యనారాయణపురం-సేఫ్ క్వార్టర్లు నిర్మించుట (స్టోరీడ్ టైపు) 32 యూనిట్ల మాదిరి క్వార్టర్లు 1. బ్లాకుకు 16 యూనిట్ల చొ॥న 2 బ్లాకులు (క్రింద 8 యూనిట్లు, మేడటి అంతస్తుపై 8 యూనిట్లు ఉజ్జాయింపు ఖర్చు రు. 76,700/- | రు. 8885/- |
| 2. | భీమవరం—చుట్టుప్రక్కల రైల్వే లిమిట్‌లోని గుంట కౌలువలను కప్పించుట. ఉజ్జాయింపు ఖర్చులు రు. 13,312/- | రు. 670/- |
| 1. | టెండరు ఫారములు అమ్ముటకు చివరితేదీ... | 12-6-57 15 గంటలకు సరకు (సా॥ 3 గంటలకు) |
| 2. | చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు వారి చే బయానా సొమ్ము అందుకొనుటకు చివరితేదీ. | 14-6-57 మధ్య 12 గంటలలోపుగా. |
| 3. | టెండరు ఫారము ఖరీదు... | రు. 10/- |
| 4. | మిగత వివరములు డివిజనల్ సూపరింటెండెంటు విజయవాడవారి ఆఫీసునుండి పొందవచ్చును. | (వర్క్స్ బ్రాంచి) |

---

# నాగార్జున సాగరం ప్రాజెక్టు పనివారికి పాల సప్లయి పథకం

## అభివృద్ధి సంఘం పరిశీలన

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 4: నాగార్జునసాగరం ప్రాజెక్టు వద్ద పని చేస్తున్నవారికి రోజూ 1500 పౌన్ల పాలు సప్లయిచేసే ఒక పథకం ఇప్పుడు పరిశీలనలో ఉన్నది. వంద బర్రెలను మేపడానికి వీలయ్యే 600 ఎకరాల పచ్చిక బీడుతో సహా వెయ్యి ఎకరాలలో అక్కడ ఒక క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పశుసంపద శాఖ డైరెక్టరు తయారుచేశారు. ఈ పథకానికి రు. 320 వేలు పెట్టుబడి ఖర్చూ, రు. 118 వేలు సాలుసరి ఖర్చూ అవుతుందని అంచనా.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన నాగార్జున సాగరం ప్రాజెక్టు అభివృద్ధి సంఘ సమావేశంలో ఈపథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వమే ఈక్షేత్రాన్నీ పాలసప్లయి కేంద్రాన్నీ నిర్వహించే బదులు ఈపనిని సహకార సంఘానికి ఒప్పగించే సూచననుకూడా సమావేశంలో పరిశీలించారు. సహకార సంఘం ద్వారా గ్రామీణులవద్ద పాలు కొని శుద్ధిచేసి ప్రాజెక్టువద్ద పని చేస్తున్నవారికి సప్లయి చేయిస్తారు. అంటే గుంటూరులో ప్రస్తుతం అమలులో వున్న పాలసప్లయి పథకం మాదిరిగా సహకార సంఘం ద్వారా పాలు సప్లయి చేస్తారన్నమాట. ఈ రెండు పద్ధతులలో ఏది లాయక్‌గా వుండేది తేల్చుటకు నేందుకుగాను రెండు పథకాల వివరాలనూ తయారుచేయవలసినదిగా సహకార సంఘాల రిజిస్ట్రారును కోరారు.

సహకార సంఘాల ఆధీనంలో నాగార్జున సాగరం ప్రాజెక్టు స్థలం వద్ద దుకాణాలను ఏర్పాటుచేసే ప్రతిపాదనను కూడా అభివృద్ధి సంఘం పరిశీలించింది. భారత్ సేవక్ సమాజ్ ద్వారా ప్రాజెక్టు నిర్మాణం పనులలో ప్రజలసహకారం కలుపుకొనరావడంవంటి సమస్యలనుకూడా అభివృద్ధి సంఘం పరిశీలించింది.

ఈనెల ఆగస్టు 12 తే నాగార్జున సాగరం ప్రాజెక్టు అభివృద్ధి సంఘం సమావేశమవుతుంది. నాగార్జున కొండ తివ్వకం పనుల సమన్వయ సంఘ సమావేశం జూన్ 18 న ఇక్కడ జరుగుతుంది. ఈసంఘానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు అధ్యక్షుడు. అదేరోజు మధ్యాహ్నం నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్వహణ కుండలి సమావేశమై ఇంతవరకూ జరిగిన ప్రాజెక్టు నిర్మాణం పనిని సమీక్షిస్తుంది.

బహిరంగసభలలో ప్రజలచేత ఈదీక్షు పట్టిస్తారు. అవసరమైన ప్రాంతాలన్నింటిలోనూ ఈ దీక్షను ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయించవలసినదిగా అధికారులను రాష్ట్రప్రభుత్వం కోరింది.

## ప్రాథమికోపాధ్యాయుల సమస్యలు

### కేంద్రమంత్రికి ఎరుకపరచే కృషి

హైదరాబాదు, జూన్ 4: అఖిల భారతప్రాథమికోపాధ్యాయులసమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ వి. శేషయ్య త్వరలో ఢిల్లీకి వెళ్లి, రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ ఫలితంగా ప్రాథమికోపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులలో వచ్చిన చిక్కులనూ వాటి నివారణోపాయాలనుకేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టరు శ్రీ మాలీకి వివరిస్తారు. శ్రీ శేషయ్య బొంబాయి, తిరువనంతపురం, ఎర్నాకుళం, మదరాసు, మైసూరువెళ్లి అక్కడి ప్రాథమికోపాధ్యాయ సమాఖ్యశాఖలు చేస్తున్న కృషిని చూచి వచ్చారు.

### పారిశ్రామిక వివాదాలు

హైదరాబాదు, జూన్, 4: హైదరాబాదులోని డి. సి. ఆర్. మిల్లు యజమానులకూ, పనివారికీ వచ్చిన వివాదాన్ని పారిశ్రామిక వివాదాల పరిష్కార న్యాయస్థానానికి ప్రభుత్వం పంపించింది.

పందలపాకలోని శ్రీరామచంద్ర మిల్లు యజమానులకూ పనివారికీ వచ్చిన వివాదాన్ని కూడా పారిశ్రామిక వివాదాల పరిష్కార న్యాయస్థానం విచారిస్తుంది. పనివారిని పని నుంచి బర్తరఫ్ చేసినందున ఈ తగాదా వచ్చింది.

## రాష్ట్రంలో జొన్నపంట

### కిందటి సంవత్సరం కంటే ఈయేడు కొంచెం ఎక్కువ

హైదరాబాదు, జూన్ 4: ఈ యేడు 58,72,000 ఎకరాలలో జొన్న పంట వేశారు. కిందటి సంవత్సరం 58,87,000 ఎకరాలలో జొన్న వేశారు. అంటే జొన్న వేసిన చేలు ఈ యేడు సూటికి ఎకరా చొప్పున పెరిగిన వన్నమాట. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, కడప, చిత్తూరు, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్ ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో జొన్న వేసిన చేలు ఈ యేడు ఎక్కువైనవి; మిగతా జిల్లాల్లో తగ్గినవి.

తెలంగాణాలో జొన్న ముఖ్యమైన పంట. ఆంధ్రలోని మొత్తం జొన్న చేలలో సూటికి 80 వంతులు కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో ఉన్నవి.

పంట పెరిగే కోజులలో వానలు ఎక్కువైనందున కృష్ణా, నెల్లూరు, కర్నూలు, కడపజిల్లాలలో ఈ యేడు జొన్నపంట తగ్గింది. మిగతా జిల్లాల్లో బాగానే ఉన్నది. మొత్తం రాష్ట్రం మీద కిందటి సంవత్సరం 8,19,000 టన్నులూ, ఈ యేడు 9,05,000 టన్నుల జొన్న పండింది.

## అడవుల రక్షణకు ప్రజల దీక్ష

### ప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 8: దేశంలోని అడవులనూ, ఆ అడవులలో నివసించే జీవరాశినీ రక్షిస్తామని దీక్షు వహించవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్రప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ చేసిన సూచన ననుసరించి ఇట్లా ప్రజలకు విజ్ఞప్తి చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. "గౌతమ బుద్ధుడూ, గాంధీజీ జన్మించినదేశంలో పుట్టిన నేను మన దేశంలోని అడవులనూ, వాటిలోని నోరులేని జీవరాశినీ రక్షిస్తానని దీక్షు వహిస్తున్నాను" అని ప్రతిజ్ఞ పూనాలని కేంద్రప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ సూచించింది.

ఈపారి జరిగే వనమహోత్సవాలూ, వన్యమృగ రక్షణ వారోత్సవాలలో, బహిరంగసభలలో ప్రజలచేత ఈదీక్షు పట్టిస్తారు. అవసరమైన ప్రాంతాలన్నింటిలోనూ ఈ దీక్షును ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయించవలసినదిగా అధికారులను రాష్ట్రప్రభుత్వం కోరింది.

## ఇంజనీరింగ్‌లో ప్రయోగ శిక్షణ

### ఉపకారవేతనానికి ప్రభుత్వం ఏర్పాట్లు

న్యూఢిల్లీ జూన్ 3: 1957 లో ఇంజనీరింగ్ సాంకేతికశాస్త్రంలో పట్టభద్రులైనవారికి, డిప్లొమా పొందినవారికి, పారిశ్రామిక సంస్థలలో శిక్షణ ఇప్పించేందుకు, భారత ప్రభుత్వ విద్య, శాస్త్రపరిశోధనశాఖ, దేశంలోని వివిధ పారిశ్రామిక సంస్థలతోనూ, ప్రభుత్వ సాంకేతికశాఖతోనూ, యింకా యితర సంస్థలతోనూ సంప్రదించి, అవసరమైన యేర్పాట్లు చేసినట్లు యివాళ అధికార ప్రకటన వెలువడింది.

ఇలా శిక్షణయిచ్చే సంస్థలు 1300 దాకా ఉన్నాయి. ఇందులో 900 సంస్థల్లో పట్టభద్రులకు, 400 సంస్థల్లో డిప్లొమాపొందినవారికి శిక్షణ లభిస్తుంది. శిక్షణకాలం ఏడాదినుంచి రెండేళ్ల దాకా ఉంటుంది.

ఈ శిక్షణకు ఎంచుకొన్న విద్యార్థులు ఒక్కొక్కరికి పట్టభద్రులైతే నెలకు 15%లు డిప్లొమాపొందినవారైతే నెలకు రు 100 లు ఉపకారవేతనంగా ఇస్తారు. ఇంజనీరింగ్ లేదా సాంకేతిక శాస్త్రంలో ప్రభుత్వ పరిగణన పొందిన యే సంస్థలోనైనా పరీక్ష చదివి పట్టభద్రులైనవారు, డిప్లొమా పొందినవారు దరఖాస్తు పెట్టుకోవచ్చు.

## ఏటా 65 వేల టెలిఫోన్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 8: ద్వితీయ పంచవర్షప్రణాళిక కాలంలో ఏటా 65 వేల టెలిఫోన్ పరికరాలను, 45 వేల ఎక్స్‌ఛేంజ్ లైన్లు తయారయ్యేట్లుగా ఉత్పత్తి ప్రమాణాన్ని క్రమంగా పెంచాలని బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ వారు సంకల్పించారు.

ఈ కంపెనీ వాటాదార్లకు 1955-56 సంవత్సరం లాభంలో సూటికి 2½ వంతులు లాభం పంచింది. ఇందులో ఎక్కువ వాటాలు కలిగిఉన్న భారత ప్రభుత్వానికి, యీ లాభం క్రింద 9 లక్షలు వచ్చింది.

ద్వితీయ పంచవర్షప్రణాళిక కాలంలో 218 లక్షలు యీ కంపెనీ పెట్టుబడి పనులకోసం ఖర్చుచేయాలని సంకల్పించారు.

1956 మార్చి 31 న తేదీతో అంతమైన సంవత్సరంలో మొత్తం 2599570/-లు లాభం వచ్చింది.

## రాష్ట్రాల్లో లంచగొండితనం నిర్మూలనకు కేంద్రం తోడ్పాటు

### పోలీసు ఉద్యోగులను ఎరువుగా తీసికొనడానికి అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 4: పరిపాలనాశక్తి సామర్థ్యాలను పెంపొందించడాన్ని గురించీ, వివిధరంగాలకూ అవసరమైన ఉద్యోగులను గురించీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు దేశీయాంగశాఖామంత్రి శ్రీ పంత్‌తో మాట్లాడారు. రాష్ట్రాలలోని లంచగొండితనం నిర్మూలనకు గాను కేంద్ర పోలీసు ఉద్యోగులను ఎరువుగా తీసికొనడానికి ముఖ్యమంత్రులు అంగీకరించారు. అదే విధంగా ఐ. ఎ. యస్. మొదలైన కొంతమంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను కేంద్రం తీసికొంటుంది. పోలీసు నిబంధనావళిని మార్చాల నే విషయాన్ని కూడా ముఖ్యమంత్రులు చర్చించారు. జాతీయాభివృద్ధి మండలి సమావేశం కోసం వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రులు శ్రీ పంత్‌ను కలిసికొని ఈ విషయాలనుగురించి మాట్లాడారు.

కేంద్రపాలనలో ఉన్న మణిపూర్, త్రిపురా హిమాచల ప్రదేశ్, నికోబార్, అండమాన్ దీవులను గురించి కూడా వీరు చర్చించారు. ఈ ప్రాంతాలలో పనిచేసేందుకు కొంతమంది ఉద్యోగులను బదులుగా పంపేందుకు కొంతమంది ముఖ్యమంత్రులు అంగీకరించారు. హిమాచల ప్రదేశ్‌కు పంజాబ్‌నుండి ఉద్యోగులను పంపడానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదించారు.

పోలీసు, వివిధ రంగాలకు అవసరమైన సిబ్బందిని గురించిన చర్చలో, ఆయా రాష్ట్రాలు తమకవసరమైన ఉద్యోగులు, వారికి గల శిక్షణ సదుపాయాలు మొదలైన వివరాలన్నిటినీ సేకరించాలనీ, ఈ విషయాల సేకరణకు ఒక సీనియర్ ఉద్యోగిని నియమించాలనీ శ్రీ పంత్ సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని పరిశీలించేందుకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు.

వెనుకబడిన తరగతులకు కేటాయించిన సొమ్ము సంవత్సరం ఆఖరుకు ఖర్చు కాకుండా మిగిలిపోతోందనీ, ఇక ఇలా మిగిలిపోకుండా మొత్తాలన్నిటినీ సకాలంలో ఖర్చు చేసి, ఆయా పథకాలను శీఘ్రంగా అమలు జరపాలనీ కూడా శ్రీ పంత్ చెప్పారు.

హైకోర్టులలో పరిష్కారం కాకుండా నిలవఉన్న కేసులను సాధ్యమైనంత శీఘ్రంగా పరిష్కరించే విషయాన్ని కూడా ముఖ్యమంత్రులు పరిశీలించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసికోవాలని వీరు నిశ్చయించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, బొంబాయి, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూర్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

## "అగ్‌వాలా" పదవులు రద్దు చెయ్యాలి

### దక్షిణ రైల్వేఇంజన్ పనివారల వినతి

విజయవాడ, జూన్ 8: రైల్వే శాఖలో "అగ్‌వాలా" పదవులను పూర్తిగా రద్దుచెయ్యాలని దక్షిణరైల్వే ఇంజన్ పనివారలు గతనెల 31 వ తేదీన ఇక్కడ జరిగిన 10 వ వార్షిక మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మహాసభకు జాతీయ రైల్వేఉద్యోగి సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు. మాజీ ఎస్. ఐ. ఆర్., ఎం. ఎస్. ఎం., మైసూరు రైల్వే మండలాలలో పనిచేస్తున్న ఉద్యోగి ప్రతినిధులు హాజరయ్యారు.

రైలు ఇంజన్లలో ప్రస్తుతం పని చేస్తున్నవారి నందరినీ ఖాయంచెయ్యాలనీ, "బి" తరగతి ఫైర్మన్లను సరాసరి నియమించే విధానాన్ని రద్దుచెయ్యాలనీ, "బి", "సి" తరగతుల ఇంజన్ డ్రైవర్లకు ప్రథమంలో ఇచ్చే జీతాలలో తేడాలు ఉంచరాదనీ మహాసభ కోరింది.

---

## జిల్లాబోర్డుల పునర్నిర్మాణం

### సెప్టెంబరు అక్టోబరులలో జరుపుతారట

హైదరాబాదు, జూన్ 4: ఆంధ్రప్రాంతంలోని జిల్లా బోర్డుల పునర్నిర్మాణం ఈ సెప్టెంబరు-అక్టోబరులలో జరుగుతుంది; జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించే సన్నాహాలు చురుకుగా జరుగుతున్నవని అధికార ప్రతినిధులలో ఒకరు చెప్పారు.

ఆంధ్రప్రాంతంలోని జిల్లా బోర్డులు 1953 జూలై నుంచీ ప్రత్యేకాధికారుల నిర్వహణలో ఉంటున్నవి. 1956 డిసెంబరు 10 వ తేదీతో ఈ ప్రత్యేకాధికారుల ఉద్యోగకాలం పూర్తికావలసి ఉండగా రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ జరిగేముందు వారి పదవీకాలాన్ని మరో సంవత్సరం ఆంధ్ర శాసనసభ పొడిగించింది.

ఆంధ్ర ప్రాంతంలో జిల్లా బోర్డుల ఎన్నికలతోపాటు తెలంగాణా ప్రాంతంలోని జిల్లా బోర్డులకుకూడా ఎన్నికలుజరిపే కృషి జరుగుతోందని ఆ అధికార ప్రతినిధి వివరించారు. ప్రస్తుతం తెలంగాణాలో ఆస్తిప్రాతిపదికపై పరిమితవోటింగు పద్ధతి అమలులో ఉన్నది. దానికిబదులు వయోజన వోటింగు పద్ధతిలో తెలంగాణా ప్రాంతంలోని జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించడానికి వీలుగా హైదరాబాదు జిల్లాబోర్డుల చట్టాన్ని సవరించే ప్రతిపాదనకూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు.

## రాష్ట్రంలో పత్తిపంట

హైదరాబాదు, జూన్ 4: రాష్ట్రం మొత్తంమీద 1956-57 లో పత్తితోటలు వేసిన భూమి సూటికి ఎకరా పెరిగింది. విశాఖపట్నం, కర్నూలు, హైదరాబాదు, మెదక్, నల్లగొండజిల్లాల్లో ఈ యేడు పత్తివేసిన భూమి తగ్గింది.

## హై[illegible] భీమ[illegible]

### ప్రాంతీయ అధికారిపై

హైదరాబాదు [illegible] ప్రతినిధులను క[illegible] డానికి ఇక్కడి [illegible] సంస్థ ప్రాంతీయ [illegible] జరు నిరాకరించిన[illegible] జీవితభీమా ఉద్యో[illegible] సమావేశంలో అ[illegible] చేశారు; ఆయనపై [illegible]

మే 4 వ తేదీన ఉద్యోగులసంఘ స[illegible] లో నియమించిన [illegible] తనను కలుసుకుని వి[illegible] డానికి మేనేజరు అను[illegible]

పరిస్థితిని మళ్ళీ పరిశీలించి భారవర్గం తనను కలుసుకుని సమర్పించడానికి అంగీకరించడానికి నిన్న సాయంకాలం జరిగిన సభ్య సమావేశంలో మేనేజరును భీమా వాణిజ్య సంస్థ ఉద్యోగులు కోరారు. అందుకు మేనేజరు ఇంకా నిరాకరించినట్టయితే తమ ఆక్షేపణ తెలియచేయడానికి చేయవలసిన పనిని నిర్ణయించేందుకు అయిదుగురు సభ్యులతో కార్యాచరణ సంఘాన్ని నియమించారు.

[illegible] కోర్టు. [illegible] లాయరు. [illegible] మూలముగా [illegible] అట్లు కానిపక్షమున [illegible] దావా చర్చింపబడి [illegible] డిక్రీ ఇవ్వబడును. తదు[illegible] క్లెయిము ఆమోదించబడదు.

బాచేతి మీ[illegible] కోర్టు సీ. 17-5-57 ఇయ్యబడినది. ఉత్తర్వు.

సూపరింటెండెంటు.

---





# రాబోవు పంటకు మీ ప్రణాళిక

మన దేశములో ప్రతివాడును ప్రణాళిక మనస్సు గలవారై యున్నారు. ఎందువల్లనన క్రమమైన అభివృద్ధి పొందుటకు ప్రణాళిక నేర్పరచుకొనుటయే మంచి పద్ధతి.

దేశమునకు ప్రణాళిక అవసరము. అదే విధముగా పొగాకు రైతునకు కూడా,

తగినంత ముందుగా జాగ్రత్తకరమైన పద్ధతి నేర్పాటు చేసుకొనుటయే పొగాకు వ్యవసాయము లాభసాటిగా యుండుటకు గల రహస్యము.

రాబోవు పంటయొక్క ప్రణాళికను నిర్ణయించుకొనుటలో సహాయపడు యీదిగువ విషయములను గురించి మీరు ఆలోచించినారా?

1. ప్రస్తుతపు దిగుబడులను, ధరవరలను అనుసరించి భూమి శిస్తు ఎంత యివ్వగలను?
2. పొగాకు వ్యవసాయమునకు సరిపోవునంత పంట మార్పును చేసిన భూమి నాకు గలదా?
3. పొగాకు పంటకు నిర్ణయించిన భూమిలో సక్రమమైన వ్యవసాయము చేయగలనా?
4. సార్థకమైన తణిఖీ చేసుకొనుటకు నేను యెంత భూమిలో పొగాకు నాటవలెను?
5. నాటుటకు నిర్ణయించిన భూమిలో పండు పొగాకును క్యూరింగు చేయుటకు సరిపోవునన్ని బ్యారన్లు నాకు ఉన్నవా?
6. భూమికి ఏవిధమయిన ఎరువులు వాడవలయును?
7. ఆరోగ్యకరమయిన మంచి నారును తయారు చేయుటకు నేను ఏమి ఏర్పాట్లు చేయవలయును?

ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్న

## ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ దీవులలో స్థాపితమైనది)

నాణ్యమే లాభము, నాణ్యమునే సాధింపుడు,
పరిమాణమును కాదు.

ILT 25.

రాక

గాలు

రు

4: మంత్రి

రా పలు దిర్ప

ప్రభావంగల

పనిమలైస్వామి

అసేతుల కోరికలను

సు వచ్చిఉన్నారు.

రు త్యాగరాయ

వి. కమలస్వామి

హంలో బస చేస్తు

జూ ఉదయము

పందలకొలది జనులు

ంచి వారి ఆశీస్సులు

జబ్బులను, కష్టు,

దీర్చుకోగాలను విభూతి

రా స్వాములవారు

న్నారు.

ములవారు యిటీవల తూత్తు

ఉండగా అనేక అంధులను

ం వయంచేశారని తెలుపబడు

వే.

శ్రీ స్వాములవారు జూన్ 6 వ

తదిని మద్రాసునుంచి వేలూరువెళ్లి

అక్కడనుంచి నేలంమీదుగా పన్రి

మలై వెడతారు.

## ప్రభుత్వ బస్సుల ఆదాయం

మద్రాసు, జూన్ 2: మద్రాసు ప్రభుత్వబస్సులు ఏప్రిల్ నెలలో రు 18066000 లను సంపాదించాయి. రోజూ సగటున 815 బస్సులు ఆ మాసంలో నడిచాయి. ఈ బస్సులలో 111 లక్షల ప్రయాణికులు ఆ నెలలో ప్రయాణం చేశారు.

## ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్

మద్రాసు, జూన్ 3: ఆకాశవాణి స్టేషన్ డైరెక్టరు డా॥ వి. కె. నారాయణమీనన్ నిన్న మద్రాసుకు తిరిగివచ్చి యీఉదయం తమ ఉద్యోగంలో చేరారు.

## సినిమా కళాకారులకు సన్మానం

మద్రాసు, జూన్ 4: 1956 సం॥ ఉత్తమ తెలుగుచిత్రాలకు ప్రభుత్వ బహుమతులు బడిసిన ప్రముఖ చిత్రనిర్మాతలు దర్శకులు నటీనటులు శ్రీయుతులు వి. యస్. రంగా, జి. కృష్ణమూర్తి, యన్. బాలచందర్ వి. నాగయ్య, ఏ. నాగేశ్వరరావు, యన్. టి. రామారావు, రమణారెడ్డి, సుమ్మడి, కుమారి జమున, శ్రీమతి జానకి ప్రభృతులకు సత్కారకానికతన్‌వారు ఆదివారం 9 వ తేదీ సా 6 గం. సౌందర్య మహాలులో సన్మానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భమున రైలు ప్రమాదం స్వార్థం అను రెండు వాటికల ప్రదర్శనం జరుగుతుంది.

## 'వ్యావహారికభాషోద్యమానికి అండ'

### శ్రీ నండూరి వెంకటసుబ్బారావు కృషికిజోహార్లు

మదరాసు, జూన్ 2: శ్రీ నండూరి వెంకటసుబ్బారావు మృతికి సంతాపం వెలిబుచ్చుతూ, ఆయన కృషిని ప్రశంసిస్తూ శ్రీ కడ్లమూడి గోపాలకృష్ణయ్య ఇలా ప్రకటిస్తున్నారు.

"వ్యావహారిక భాషోద్యమానికి ఆచరణలో అండగా నిల్చిన నండూరివారి మరణంవల్ల జాతికలుగుతున్న వైక్లవ్యాన్ని వర్ణించలేను. శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రారంభించగా శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి ప్రభృతులు ప్రాచీన ప్రయోగ ప్రదర్శనంచేసి సిద్ధాంతరీత్యా ఆ వుద్యమానికి అండగా నిలిచారు. శ్రీ నండూరు వెంకటసుబ్బారావుగారు భాషోద్యమ సిద్ధాంతాల జోలికిపోకుండా ఆచరణలో వ్యావహారిక వాదాన్ని తమ రొంకిపాటల రూపంగా కలకాలం నిలిచేట్లు చేశారు. కమ్మని రచనతో సమ్మిళితమై ఉన్నరీతిలో వేతమై కావ్యాలను కూడా మించిన గల పాటలు సైతం వాటిల్లో వున్నాయి. అయితే ఆయన యే సుముహూర్తంలో కలం పట్టారోగాని వారి కలంనుంచి వెలువడిన పాటిపాటలు యొంకిపాత్రకు తగినట్లుగా అపాత్రతి లేకుండా పామరభాషలో ప్రభవించాయి. శ్రీ సుబ్బారావుగారు యీ పాటలను సృజించడం రూపంగా కవిత్వరచనకు గ్రాంధికమేగాని పనికిరాదన్న వారి వాదాన్ని పరస్తంచేశారు. 'వ్యావహారికంలో మధురాతి మధురమైన కవితి వ్రాయవచ్చునని నిరూపించారు.

ఆయన తమ జీవితాన్ని క్లీడరుగా కంటే కవిగానే యెన్నోరెట్లు సార్థకపరచుకొన్నారు. ఆయన కవితాకన్యని జంగా "బాలరసాలసాల నవపల్లవ కోమల కావ్యకన్య"-అటువంటి కవితాకన్యను కన్న మహానుభావుడు అస్తమించడం కవితాలోకానికే దురదృష్టం పట్టినట్లు. ఆయన భౌతిక కాయం మనకు దృశ్యమానం కాకపోయినా యెంకినాయుడు భావలమధ్య ప్రతిపాటలోను, ప్రతిమాటలోను అనుక్షణం మనకు కనిపిస్తూనేవుంటారు. మనకేకాదు. తరతరాల ప్రజలకు కనిపిస్తూనేవుంటారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబీకులకు నా సానుతాపాన్ని తెలియచేస్తున్నాను."

## మొదట మంచినీటి సప్లయి పథకం

### అమలు జరపాలని ఒంగోలు పురపాలకుల నిర్ణయం

ఒంగోలు, జూన్ 2: ప్రస్తుతానికి మంచినీటి సప్లయి పథకాన్ని అమలు జరిపి, ఆ తరువాత మురికినీటి కాలవల నిర్మాణ పథకాన్ని అమలు జరపాలని ఒంగోలు పురపాలక సంఘం నిన్నటి సమావేశంలో నిర్ణయించింది.

మురికి నీటి కాలవల నిర్మాణ పథకమూ, మంచినీటి సప్లయి పథకమూ ఒకేసారి అమలు జరపడానికి డబ్బు సమకూరడం కష్టం కనుక ఈ విధంగా మంచినీటి సప్లయి పథకాన్ని మొదట అమలు జరపవలసినదిగా పురపాలక సంఘానికి ప్రభుత్వం సూచించింది. ఆ సూచన ప్రకారం ప్రస్తుతానికి మంచినీటి సప్లయి పథకాన్ని అమలు జరపాలని నిన్నటి సమావేశంలో పురపాలక సంఘం నిర్ణయించింది. సమావేశానికి శ్రీ ఎస్. సీతారామయ్య నాయుడు అధ్యక్షతవహించారు. మంచినీటి సప్లయి పథకాన్ని అమలు జరపడానికి అయ్యే ఖర్చంతా అప్పుగా ఇవ్వవలసినదిగానూ, ఈ పథకానికి సంబంధించిన సన్నాహాలన్నీ ఇదివరకే పూర్తిఅయినవి కనుక వివరాలను ఆరోగ్యశాఖ ఇంజనీరుచేత తయారు చేయించ వలసినదిగానూ ప్రభుత్వాన్ని కోరారు.

ఆ తరువాత తూర్పుపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రజలసౌకర్యానికి రూ 2 వేల ఖర్చుతో ఒక "పాయిఖానా" దొడ్డిని కట్టించే విషయం చర్చకురాగా చాలామంది సభ్యులు ఆ ప్రతిపాదనను ప్రతిఘటించారు. దానిపై ఈ సమస్యను ఆరోగ్య, వైద్యశాఖల అభిప్రాయానికి పంపించి, వారి సలహాప్రకారం పనిజరిపిస్తామని అధ్యక్షుడు అన్నారు.

ఒంగోలు పన్నులవసూలు పుదార్ల సంఘం దావా సందర్భంలో ఒంగోలు జిల్లా మున్సిఫ్ ఇచ్చిన తాత్కాలిక ఉత్తరువులపై హైకోర్టులో అప్పీలు ఖర్చుచేసేందుకైన ఖర్చును మంజూరు చేసే సందర్భంలో శ్రీయుతులు ఎన్. సీతారెడ్డి, ఎన్. శేషగిరిరావు, కె. సుబ్బారావుగారలు నిశితంగా విమర్శించి అసమ్మతి తెలియచేశారు.

కిందటి సమావేశంలో ఈ ఖర్చు సంగతి పరిశీలనకురాగా, పురపాలక సంఘానికి ఈ వ్యవహారంలో వచ్చే నష్టమే మీ లేదు కనుక ఇంత ఎక్కువ ఖర్చుతో అప్పీలు చేయవలసిన అవసరమేమీ లేదని సభ్యులు ప్రతిఘటించారు.

నిన్నటి సమావేశంలో వచ్చిన విమర్శలకు సమాధానంగా అధ్యక్షుడు కమీషనరును సమావేశంలోకి పిలిపించారు. కిందికోర్టు తాత్కాలిక ఉత్తరువులను రద్దుచేయాలనే అప్పీలును హైకోర్టుతో సేసేవ్యవహారాన్ని సబ్‌కోర్టు పరిష్కారానికి పంపించారనికూడా వివరించారు.

రు 100 అంతకులోపుజీతాల ఉద్యోగులకు రు 6 అదనపు కరువు భత్యాన్ని పురపాలకసంఘం మంజూరు చేసింది. ఇందువల్ల పురపాలకసంఘానికి నెలకు రు 1700 అదనపుఖర్చు అవుతుంది.

## చిత్తూరు ప్రాంతంలో 6 గురి అరెస్టు

గణపవరం, మే 31: పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి. అప్పారావు, పోలీసు సిబ్బందితో నిన్న జల్లికాకినాడ గ్రామంమీద దాడిజరిపి అయిదు పెద్ద సారాబట్టీలు, రెండు ఇత్తడి బిందెలలో తయారు అయిన సారా, 100 గాలన్ల ఊట స్వాధీనపరచుకొన్నారు. పోలీసులు ఈ సందర్భంలో అయిదుగురిని అరెస్టు చేశారు.

## సారా నేరానికి 6 గురి అరెస్టు

చిత్తూరు, జూన్ 1: చిత్తూరు పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ డి. రాజగోపాలరావు, ఇన్స్పెక్టరు శ్రీ పి. వెంగన్న పోలీసు సిబ్బందితో మే 30, 31 తేదీలలో ఇక్కడి హరిజనవాడ, తోటపాలెం, సంతిపేటలలోను, పరిసర గ్రామాలలోను దాడులు జరిపి, దొంగ సారా ఉన్న నేరం మీద ఆరుగురిని అరెస్టు చేశారు. పోలీసులు వారి వద్ద పదిగాలన్ల సారా కూడా పట్టుకొన్నారు.

అరెస్టు అయిన వారిని రెండు తరగతి మాజిస్ట్రేట్ శ్రీ వెంకటనరసయ్య ఎదుట నిన్న హాజరు పరచగా వారిలో ఇద్దరికి మాజిస్ట్రేట్ నెలొక నెల కఠిన కారాగార వాసశిక్ష విధించారు.

తతిమ్మా నలుగురి మీద అభియోగం తరువాత విచారణకు వస్తుంది. (స్వ.వి.)

## వీరవాసరంలో అగ్నిప్రమాదం

భీమవరం, జూన్ 1: ఇక్కడికి ఏడుమైళ్ళ దూరంలో ఉన్న వీరవాసరం గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకొని ఒక ఇల్లు తిరులబడిపోయినది. ఇక్కడి అగ్నిమాపకదళం వెంటనే ఆగ్రామం చేరుకుని మంటలు ఆర్పివేశారు. (స్వ. వి.)

మద్రాసు శాసనసభ ఉపఎన్నిక

మద్రాసు, జూన్ 3: మద్రాసు రాష్ట్రశాసనసభకు ముదురుకలత్తూరు నియోజకవర్గంలో జరిగే ఉపఎన్నికలో శ్రీ భాస్కరన్ కాంగ్రెస్ అభ్యర్థిగా నియమితులైనారు.

## గరిష్ఠ ఆదాయ, వ్యయ పరిమితి

### డాక్టరు లోహియా అభిప్రాయాలు

హైదరాబాదు, జూన్ 3: గరిష్ఠ ఆదాయ వ్యయాల పరిమితి సమస్యను నిష్పాక్షిక దృష్టితో పరిశీలించవలసినదిగా సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా విజ్ఞప్తి చేశారు. నెలకు రు 1 వెయ్యి కంటే ఎక్కువ ఆదాయం ఎవరికీ రారాదనే సమస్యపై అఖిలభారత కాంగ్రెసు చేస్తున్న చర్చపై డాక్టరు లోహియా ఇట్లా వ్యాఖ్యానించారు: "ఒక్క వేతనానికి మాత్రమే సంబంధించిన సమస్య కాదిది. కొంతమందిచేసే ఖర్చులలో జీతాలూ, ఆదాయాలూ వాటివల్ల వచ్చే మొత్తం చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఒకవ్యక్తి చేసే ఖర్చు పరిశీలన సందర్భంలో (1) భత్యాలూ-ఇతర సౌకర్యాలూ, (2) ఒకే వస్తువును అధికారులకయితే ఒక ధరకూ ఇతరులకయితే మరొక ధరకూ విక్రయించే ఏర్పాట్లవల్ల వచ్చే సౌకర్యాలూ, (3) ఒక వ్యక్తి జీవితంలో-లేక ఆయన పని చేసే నెలలలో బహిరంగంగా చేసే అసమంజసమైన ఖర్చులనూ కూడా పరిగణనలోకి తీసుకోవాలి."

"ఉత్తరప్రదేశ్‌లో నెలకు రు 500 కంటే తక్కువ జీతము తీసుకు నే దాదాపు వెయ్యిమంది ఉద్యోగులు మోటారుకార్లు, పెట్రోలు ఖర్చులుగా రు 800 కు పైగా వెచ్చిస్తున్నారు."

## రు 50 కోట్లు కలిసి వచ్చే అవకాశం

"భత్యాలూ తదితర సౌకర్యాలను క్రమబద్ధంచేసి సమంజసమైన ఖర్చులకు మాత్రమే అనుమతి ఇస్తే బడ్జెట్లో ప్రణాళికల ఖర్చులలో సాలుకు యాభై వంద కోట్ల రూపాయలదాకా కలిసి వస్తుందని నా నిశ్చితాభిప్రాయం."

ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించే ప్రధాని సెహలూ ఫలహారశాలలో కప్పుటీ 1 అణాకు అమ్ముతారు. దాని పక్కనే ఉన్న అశోకా హోటలులో అదే కప్పుటీ 2 అణాల దాకా అమ్ముతున్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ పని మీద పర్యటించేవారికి ప్రయాణఖర్చు, మకాం ఖర్చులవంటివన్నీ చాలా తక్కువ అని లోకమంతటికీ తెలుసు. ఒకేఒకవస్తువును ఒకరికి ఒక ధరకూ ఇంకొకరికి ఇంకో ధరకు అమ్మే సందర్భాలు ఇటువంటివి ఇంకా చాలా ఉన్నవి."

"వివరంగా చెప్పడానికిగాని, ఉదాహరణలు చెప్పడానికిగాని వీలులేనన్ని మూడవరకం దుబారా ఖర్చులు జరుగుతున్నవి. ఒకే ఒక బహిరంగసభ సందర్భంలో శాంతి భద్రతల రక్షణవంటి వాటికోసమని రు 50 వేలనుంచి రు 1లక్ష 50 వేల దాకా వెచ్చిస్తున్నారు. ఇటువంటివాటిలో పనానికిపైగా దుబారా అవుతుంది. కొప్పనాయకులో లేక ప్రభుత్వాధినేతలో వస్తున్నారనే కారణాన పట్టణాలనూ గ్రామాలనూ అలంకరిస్తారు-కొన్ని సందర్భాలలో వాటిని పునర్నిర్మించడమే జరుగుతుంది. ఇవన్నీ అనేక శాఖలలో జరిగే దుబారాలు కావడంవల్ల పార్లమెంటుగాని, శాసనసభలుగాని వాటిని అదుపులో పెట్టడం సాధ్యమయ్యేపని కాదు."

## శిశు సంక్షేమ సంఘ సమావేశం

గుంటూరు, జూన్ 1: ఆంధ్రరాష్ట్ర శిశు సంక్షేమ సంఘం మే 29 వ తేదిని శ్రీమతి కొత్త లక్ష్మీరఘురామ్ అధ్యక్షతను ఇక్కడ సమావేశమైరాష్ట్రసంఘం పేరు 'ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ సంఘం'గా మార్చడానికి తీర్మానించినది. హైదరాబాదు శాఖను ప్రదేశ్ సంఘంలో లీనం చేయడానికి, సంఘ కార్యాలయం హైదరాబాదులో నెలకొల్పడానికి కూడా సమావేశంలో తీర్మానించడమైనది.

సంఘ నియమావళిలో తగు మార్పులు చేయడానికి ఒక ఉపసంఘం నియమించడం జరిగినది.

సంఘాధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ రఘురామ్ డాక్టర్ పి. వీరయ్య చౌదరిని శ్రీమతి ఆ. జయప్రదాదేవిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా నియమించారు.

శ్రీమతి ప్రమీలా భగవాన్‌దాస్, శ్రీమతి కె. వి. పాపాయమ్మ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

## అమలాపురంలో రోడ్ల అభివృద్ధి

అమలాపురం, మే 30: స్థానిక పురపాలక సంఘం నిన్న శ్రీ కొల్లూరి చినవెంకటరత్నం అధ్యక్షతను సమావేశంలో రోడ్ల అభివృద్ధికి 89,730 రూపాయలు మంజూరు చేసినది.

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ పురపాలకసంఘం మొదట తీర్మానించినది. సభ్యులు రెండునిమిషాలసేపు మౌనంగా నిలబడి పంతులుగారి ఆత్మశాంతికి ప్రార్థనలు సలిపారు.

పురపాలకసంఘం క్రిందటి శుక్రవారం ప్రత్యేకసమావేశం జరిపి స్థానిక ఎస్. కె. బి. ఆర్. కళాశాలకు 1957-58 వ సంవత్సరానికి 5,000 రూపాయలు మంజూరు చేసినది. (స్వ. వి.)

క్రీడారంగం

# మొదటి క్రికెట్ టెస్టు డ్రా

## ఇంగ్లండ్ కాప్టన్ మే 285 పరుగులు నాట్ అవుటు

## ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 7

హైదరాబాద్

(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 వీణ వి. లక్ష్మీనరసమ్మ (విజయవాడనుంచి రిలే) 7-45 క. వా. 8 ఆం. వా. 8 15 హిం. వా. 8-30 ఖయాల్ 8-45 భజన్.

మ॥ 12-30 గీతావళి 12-50 మ. వా. 1 శ్రీ సంసార్ (హిందీ ఉర్దూ) 1 45 విరామసంగీతం 1-50 తె. వా.

సా॥ 5-30 భజన్ 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 బి. రామసింగ్ 6-30 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 టి. కృష్ణ అయ్యంగార్ (బెంగుళూరునుంచి రిలే) 9 ఆంగ్ల వార్తలు 9-15 ఉ. వా. 9-30 సుగమ సంగీత్ (మద్రాసునుంచి రిలే) 9-50 ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 వీణ: వి. లక్ష్మీనరసమ్మ 7-45 గాంధీచర్చ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 గీతమంజరి 1-30 వాద్యసంగీతం 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 క్లారినెట్.

సా॥ 5-30 క్లారినెట్: షేక్ హుస్సేనసాహెబ్, 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 టి. కృష్ణఅయ్యంగార్ (బెంగుళూరునుంచి రిలే) 9 ఆం. వా. 9-15 శిక్ష (నాటిక) 9-30 సుగమ సంగీత్ (మద్రాసునుంచి రిలే) 9-50 వాద్యసంగీతం 10 వీణ: వి. లక్ష్మీనరసమ్మ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తె. వా. 7-30 నాదస్వరం: పల్లం ఎ. కృష్ణన్ (తిరుచ్చినుంచి రిలే).

మ॥ 12-30 ఎం. పి. లక్ష్మి 1 మూడర్ నిగమ్స్ 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 కె. ఎం. ఎ. ముజీద్ 2-40 వయోలిన్ 2-50 వేణువు: మూ ఎ వరం వి. సరస్వతి.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 ఆర్. పసుమర్తి 6-05 ప్రాంతీయ వా. 6-15 వీణ: వి. రాఘవన్ 6 45 ఎస్. జయలక్ష్మి 7-15 తె. వా. 7-30 టి. కృష్ణ అయ్యంగార్ (బెంగుళూరునుంచి రిలే) 9 జంత్రిసమ్మేళనం 9-15 పాట్టుపాడెలగళ్ 9-30 సుగమ సంగీత్ 9-50 గానలహరి 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 41. 82మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె 7 తె. వా. 7-15 సుగమ సంగీత్ 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211. 8, 31. 28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1 గీతమాలిక 1.30 ఆం. వా. 1-40 గానమంజరి 1-50 తె. వా. 2 గీతమంజరి 2-10 ఎ వలె.

(211.8, 49.30 మీటర్లు)

సా॥ 5 ఎ వలె 5-30 గాంధీచర్చ 5-45 విరామసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, 6 ఆం. వా. 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎ వలె 9 ఆం. వా. 9-15 ఆంగ్లప్రసంగం 9-30 ఎ వలె, 10-30 ప్రసారసమాప్తి.

## బళ్ళారిలో ధరలు

బళ్ళారి, జూన్ 3: ఈ నెల 1 వ తేదీతో అంతమైన వారంలో బళ్ళారి మార్కెటులో ధరలు ఈ క్రిందివిధంగా ఉన్నవి:

(కపాస్ 892 పౌన్లు)

ముంగారి రు. 125 నుంచి 130 వరకు
ఫారమ్ రు. 135 నుంచి 140 వరకు
లక్ష్మి రు. 90 నుంచి 105 వరకు

లింట్: ముంగారి- రు. 845 ఫారమ్ రు. 875 నుంచి 882 వరకు లక్ష్మి రు. 245 నుంచి 257 వరకు.

వేరుసెనగ కాయలు—20 పౌనుల మణుగు- రు. 6-06 వేరుసెనగ నూనె (25 పౌనుల మణుగు)- రు 16-25 వేరుసెనగ విత్తులు (581 పౌన్లు) రు. 164 నుంచి 168 వరకు వేరుసెనగపిండి—టన్ను ఒకటికి రు. 220 నుంచి 222 వరకు.

మణుగు ఒకటికి: ఉల్లిపాయలు—రు. 1-50 నుంచి 2-00 వరకు. మిరప కాయలు- రు 29 నుంచి 32 వరకు వెల్లుల్లి- రు. 3-75 నుంచి 5-00 వరకు చింతపండు- రు. 3-50 నుంచి 4-00 వరకు. (స్వ. వి.)

## రవాణాకు నదులను కలిపే పథకం

న్యూఢిల్లీ, జూన్ 4: దేశంలో నీ రవాణాకు వివిధనదులను కలిపే పథకంపై పరిశీలక సంఘం చర్చించింది. ఈ రవాణా ఏర్పాట్లకు తీసికోవలసిన చర్యలనుగురించీ, అనుసరించవలసిన విధానాన్నిగురించీ వీరు నిన్న నేడు పరిశీలించారు. ఖాదిల్ వాస్లాలోని కేంద్ర జలవిద్యుత్ పరిశోధక కేంద్రాన్ని ఈ సంఘం బస్తీ తేదీన పరిశీలిస్తుంది. పడవలూ నౌకలను పరిశీలించే కొలనును కూడా వీరు చూస్తారు. వీరు తూర్పు తీరంలో ఆగస్టు 1 నుండి 12 తేదీ మధ్య పర్యటించాలని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరీ నదులను కలిపే పథకాన్ని బకింగ్‌హాం, పదిరాణీగర్ కాలువలను వినియోగాన్ని వీరు పరిశీలిస్తారు.


ఆంధ్ర ప్రదేశ్ అంతటా
అతివిజయవంతముగ
ప్రదర్శింపబడుచున్న
మాడర్న్ థియేటర్స్ వారి
వీరకంకణం
(తెలుగు)
నేడే చూడండి
పూర్ణా రిలీజ్.

త్రివిధ ముల్లైన చర్యలు!
మీపిల్లను ఎక్కువ భద్రంగా రక్షిస్తుంది!
మీ పిల్లకు బాదలేకుండా చేసుకోడానికి మీరు నిజంగా మంచి బూట్‌బ్రష్—కాల్టెక్స్‌వారు తయారుచేసిన వైలాసి బూట్‌బ్రష్ వాడండి! అది భద్రంగా మీ పిల్లను రక్షించగలగడానికి కారణాలు—
• త్రివిధములైన చర్యలు—కుదుళ్లకుపోయి శుభ్రంగా చేసి, చిగుళ్లను గట్టిపరుస్తుంది.
• అది సీలువేయబడివున్న ప్లాస్టిక్ గొట్టములో ఆరోగ్య ప్రదంగా వుంటుంది.
• పళ్లను లోపల, వెలుపల బాగా తళతళా శుభ్రపరచగలదు.
• మృదువుగా మెరుగు పెట్టబడి... సున్నితమైన ఎనామెల్‌కు హాని గొట్టదు.
కాల్టెక్స్
టూత్ బ్రష్
ఆరోగ్యప్రద

రెక్సోనా సబ్బులో, కేడిల్...చర్మమును పోషించునటువంటియు మీ సహజ సౌందర్యమును బయల్పరచుటకు సహకరించునటువంటియు ఒక ప్రత్యేక సూనెల మిశ్రమము గలదు!
ఇది ఒక్కటే కేడిల్‌తోగూడిన సబ్బు
రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్ తరపున భారతదేశంలో తయారుచేయబడినది
RP. 148 X52 TL



THAN HALF PRICE
FOR 15 DAYS MORE
ALL WATCHES MADE BY
FAMOUS FACTORIES
EACH GTD. 10 YEARS
FREE—One Wrist Watch on purchase of 3 Wrist Watches at a time, one Pocket Watch on 2 Wrist Watches & one Fountain-pen on purchase of one Wrist Watch.
POCKET WATCH 28/- 13/-
MEDIUM POCKET WATCH 32/- 15/-
GERMANY TIME PEACE 32/- 15/-
SUPERIOR ALARM 36/- 17/-
NO. 994 SIZE 6¾
21 JLS WATER PROOF CHROME 80/- 39/-
21 JEWELS ROLD GOLD 86/- 42/-
15 JEWELS WATER PROOF 75/- 36/-
NO. 995 SIZE 8 3/4
21 JLS. WATER PROOF CHROME 88/- 42/-
21 JEWELS ROLD GOLD 95/- 45/-
17 JEWELS WATER PROOF 75/- 37/-
NO. 996 SIZE 7¾
15 JEWELS ROLD GOLD 73/- 35/-
15 JEWELS 10 MICRONS 75/- 38/-
NO. 500 SIZE 7¾
15 JEWELS ROLD GOLD 75/- 36/-
15 JEWELS 10 MICRONS 80/- 39/-
NO. 961 SIZE 8¾
5 JEWELS ROLD GOLD 50/- 24/-
15 JEWELS ROLD GOLD 68/- 32/-
H. DAVID & CO.
POSTBOX No 11424, CALCUTTA 6


Printed and Published for Nageswaar Rao Estates (private Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambu Prasad.